# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 20 అక్టోబరు, 2024 | పేజీలు :8


## విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలి




**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి:** పాఠశాల స్థాయి నుండి రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఐడీఓసి సమావేశమందిరంలో రోడ్ సేఫ్టీ అంబాడిర్స్‌కు అవగాహన, క్విజ్ పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండి, ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ఆయా 61 పాఠశాలల్లో 122 మంది అంబాసిడర్లను నియమించామని, ప్రతీ ఒక్కరికి డ్రైవింగ్ రూల్స్ తెలియడం వలన ప్రమాదాలు అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, పోలీసు అధికారులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పాటునందిస్తా

### ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వి.నరేందర్‌రెడ్డి





**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** పట్టభద్రులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం వచ్చే విధంగా ప్రణాళికలను రూపొందించి అమలు చేయ డానికి కృషి చేయడంతో పాటు వారికి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఉంటానని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శని వారం కరీంనగర్‌లోని పలు పాఠశాలలను, కళాశాలలను సందర్శిం చిన సంధర్భంగా ఏర్పాటు చేసిన పలు ఆత్మీయ సమ్మేళనాలలో పాల్గొని మాట్లాడారు. రానున్నటువంటి పట్టభద్రుల శాసనసభ శాసన మండలి ఎన్నికల్లో ప్రతి ఒక్క అర్హత కలిగిన పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని సామాజిక వాతావరణాన్ని నెలకొల్పి అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు. ఉత్తమంగా వ్యవహరించి సమాజానికి తోడ్పాటునందించే విధంగా ఎదగాలని కోరారు. ప్రస్తుత సమాజంలో పట్టభద్రులకు ఉద్యోగాల కల్పన విషయంలో ఆలస్యం జరిగిన వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తానని, వారికి ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పారు. ప్రైవేట్ యాజమాన్యాలలో పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను జారీ చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. విద్యారంగంలో నూతన ఒరవడిని తీసుకుచ్చే అవసరం ఎంతగానో ఉందన్నారు. విద్యను వ్యాపారం చేయకుండా సమాజ అభివృద్ధికై వ్యాప్తి చేయాలని కోరారు. వచ్చే జూన్‌లో ఉమ్మడి కరీంనగ్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గాల్లో పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న అభ్యర్థులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి తరపున ఉచిత కోచింగ్ శిక్షణ కేంద్రా లను ప్రారంభిస్తానని చెప్పారు. అదే విదంగా పోటీపరీక్షల ఆశావ హుల సౌకర్యార్ధమైన ఈ దీపావళి పర్వదినాన ప్రత్యేక యాప్‌ను ప్రశే శపెట్టడం జరుగుతుందన్నారు. ఆశావహులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడమే కాకుండా ఉద్యోగ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఉత్తర తెలంగాణను అన్ని రంగా లను అగ్రగామిగా నిలిపి హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి పరిచి ఆర్థిక వనరులను పెంపొందించడంలో కీలకంగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యలు తెలుసుకున్న సీపీ





**ప్రజాపక్షం, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రతిఒక్కరూ మంచి క్రమశిక్ష ణతో విధులు నిర్వహించాలని సీపీ కల్మేశ్వర్ సింగేనవార్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీసు సిబ్బందికి గల సమస్యలను తెలుసుకోవడానికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్య క్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీ కల్మే శ్వర్ హాజరై మాట్లాడారు. సమాజంలో పోలీసలకు మ ంచి పేరు తేవా లన్నారు. ప్రతిఒక్కరూ మంచి క్రమశిక్షణతో విధులు నిర్వహించాల న్నారు. అనంతరం సిబ్బందికి ఉన్న వారి సమస్యలు, సందేహాలు, బాగోలులపై అడిగి తెలుసుకున్నారు. సత్వర చర్యలకు ఉత్తర్వులు జారీ చేశారు. సిబ్బందికి ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకరావలన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ(అడ్మిన్) కోటేశ్వర్‌రావు, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆర్మూర్, బోధన్, స్పెషల్ బ్రాంచ్ ట్రాఫిక్, ఆర్మూడ్ రిజర్వు సిసిఎస్ సిసిఆర్‌బి ఏసిపిలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు ఆర్ఎస్సైలు, ఎఆర్ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బంది హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ధర్మారం మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం అద నపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ధర్మారం మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియను,ఆకస్మికంగా తనిఖీ చేశా రు.ధర్మారం మండలం బొమ్మరె డ్డిపల్లి గ్రామం లో సర్వే నెంబర్ 375 లోని ప్రభుత్వ భూమి 23 ఎకరాల 8 గుంటల సర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్రస్థా యిలో పరిశీలించారు. ఖిలా వనపర్తి గ్రామంలో ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పూర్తయిందని, బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో అదనపు బృందాలను ఏర్పాటు చేసి త్వరగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కు సూచిం చారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, ధర్మారం తహసిల్దార్ ఆయూబిద్దున్, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు

# రైతుల నిరసన



**ప్రజాపక్షం / గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం బిబిరాజ్‌పల్లి నుండి రాఘు పట్నం వరకు ఉన్న ఎస్సారెస్పి కెనాల్ కాలువ పక్కన ఉన్న దారిలో నుండి గత కొంతకాలంగా రాకపోకలు రైతులకు ఉండేవి కానీ ఈ మధ్య కాలం నుండి అదే గ్రామానికి చెందిన ఓ రైతు ఇ టువైపు నుండి ఎలాంటి దారి లేదని సదరు రైతులను ఇబ్బందులకు గురి చేయడం వలన మం దు డబ్బాలతో శనివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యా లయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ పంట పొలాలకు వెళ్లడానికి అందరూ కలిసి కెనాల్ కాలువక పక్క నుండి దారి ఉండాలని పరిహారం నిమిత్తం గత 20 సంవత్సరాల కిందట భూములను ఇచ్చారని, రైతులకు ఇప్పటికి ఎలాంటి నష్టపరిహారం రాకపోవడంతో రైతులలో ఒక రైతులు ప్రస్తుతం వెళ్తున్న దారికి నేను భూమి ఇవ్వలేనని, నిన్న వారి కుటుంబ సభ్యులతో కలిసి మందు డబ్బాతో తహశీల్దార్‌ను కలిసిన సంఘటన విధితమే సదరు రైతు నరేష్ నా భూమిలో నుండి ఎవరికి దారి లేదని, ఎవరూ కూడా నడవడానికి వీలు లేదని పక్క రైతులను నడవనివ్వక మిగతా సదరు రైతులు పంట చేతికి వచ్చే సమయంలో ఇప్పుడు దారి లేదని దారిని మూసివేస్తున్న రైతును వెంటనే అదికారులు స్పం దించి దారి సమస్య పరిష్కరించాలని సదరు రైతులు తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలపడంతో విషయం తెలుసుకున్న ఎస్సై చిర్ర సతీష్ నిరసన స్థలానికి చేరుకుని తహశీల్దార్‌తో మాట్లాడి సదరు రైతులు నిరసన విరమింపజేశారు. అనంతరం రైతులు ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లం ప్రవీణ్, నునుగోపుల చిన్న నర్సయ్య, కాసవేని కొమురయ్య, తొట్ల చంద్రశేఖర్, అల్లం రాజయ్య, గుజిలం మహేష్, తిప్పనవేని రాజకుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో మోటివేషన్ ప్రోగ్రామ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో సిరి ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సైకాలజిస్ట్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ తిరునగరి శ్రీహరి చే విద్యార్థినీ విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ 7447కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీహరి విద్యార్థినీ విద్యార్థులకు పలు ప్రేరణ కలిగించే కథలను చెప్పి, వారిలో స్ఫూర్తిని నింపారు. అలాగే తన ఉపన్యాసంలో పిల్లలను భాగస్వాములను చేస్తూ వారితోనే పలు విషయాలను చెప్పిస్తూ, మిగతా పిల్లలకు కూడా మన ఆలోచనా విధానం ఎలా ఉంటే మనల్ని అందరూ గుర్తిస్తారు అనే విషయాలను వారు ప్రత్యక్షంగా నేర్చుకునేలా వివరించారు.



పిల్లలు ఏకాగ్రతతో టీచర్లు చెప్పిన పాఠాలను విని, మళ్ళీ ఒకసారి చదువుకుంటే అది చాలా రోజులు గుర్తుండి పోతుందని, అందుకే పిల్లలంతా తమ లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదల, క్రమశిక్షణ ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. మనల్ని మనం నమ్మితే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని అన్నారు. అందుకే ముందుగా మన పట్ల మనకి నమ్మకం ఉండాలన్నారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కాలంలో పిల్లలంతా సోషల్ మీడియా ప్రభావంతో తమ చదువుని నిర్లక్ష్యం చేస్తూ, తమ ప్రవర్తన, క్రమశిక్షణ లేకుండా తయారవుతున్నారు అని, ఈ రకమైన మోటివేషన్ క్లాసెస్ నిర్వహించడం వల్ల వారు కొంతనైన మారి, సమాజం గర్వపడే స్థాయికి ఎదగాలనే ఒక ఆశయంతో శనివారం ప్రముఖ మోటివేటర్ శ్రీహరి చే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపి, పిల్లలకి అద్భుతమైన విషయాలను చెప్పి, వారిలో మార్పు వచ్చేలా కృషి చేసిన శ్రీహరి కి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చైల్డ్ హెల్ప్ లైన్ 1098పై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/రామగిరి :** పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న 1098 కు ఫోన్ చేయాలని పెద్దపల్లి చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రేనుకుంట్ల సతీష్ అన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన సదస్సు శనివారం రామగిరి మండలం సుందిళ్ల గ్రామం లోని జడ్పీహెచ్ఎస్ & ఎంపీపీఎస్ స్కూల్ లో నిర్వహించారు. పిల్లలకు బాల్య వివాహాలు వ్యవస్థ రద్దు అయ్యిందని, అలా చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటయ్యాన్నారు. పిల్లలను పనిలో పెట్టుకొని పనులు చేయించితే బాల కార్మికుల చట్టం ప్రకారం శిక్ష పడుతుందని అన్నారు. బడి బయట పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, పోక్స్ చట్టం, అనాధ పిల్లల గురించి అవగాహన కల్పించారు. పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న ఈ 1098 కి ఫోన్ చేయాలనీ పిల్లలకు చెప్పడం జరిగింది.పిల్లలు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని కోరారు. పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న 24 గంటలు పని చేయడం జరుగుతుందని, ఈ చైల్డ్ హెల్ప్ లైన్1098 కి కాల్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో స్కూల్ హెచ్ఎం వసుందర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యుజిసినెట్‌లో విజయం సాధించిన శిరీష..

**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా :** నేషనల్ ఎలిజిబుల్ టెస్ట్(నెట్)కి లక్ష్మ చాంద గ్రామానికి చెందిన శిరీష ఎంపికైంది.నెట్ పరీక్షల్లో లక్షలాది మంది పోటీ పడగా,శిరీష జాతీయ స్థాయిలో క్వాలిఫై అయి చరిత్ర సృష్టించింలో విజయం సాధించడంతో ఆమె అసిస్టెంట్‌ప్రొఫెసర్‌గాపనిచేసేఅర్హతసాధించారు. దీనిపట్ల తల్లిదండ్రులు కుంటుంబ సభ్య లు గ్రామ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నా రు.

## జిల్లా స్థాయి ఖో ఖో పోటీలు ప్రారంభం..



**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో ఖోఖో అండర్ 14 విభాగంలో బాల బాలికలకు ఈ ఓ రవీందర్ రెడ్డి పోటీలు ప్రారంభించారు.వ్యాయామ విద్య కోసం తరగతులు పాఠశాలల్లో నిర్వహించి విద్యార్థులు శారీరక మానసిక దారుఢ్యాన్ని పెంపోందించుకొని నిత్యం ఆటలు ఆడే విధంగా చూడాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ అశోక్ వర్మ,ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు,తాజా మాజీ జెడ్పిటిసి ఓ స రాజేశ్వర్,గ్రామ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి,నిర్మల్ ఎఎంసి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉటుందని ఆ శాఖ పట్టణ సహాయ ఇంజనీర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని 33/11 కేవి, రూరల్ సబ్‌స్టేషన్లలో మరమ్మతులలో భాగంగా ఆసిఫాబాద్ పరిధిలోని ఏరియాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులు దీనికి గమనించి సహకరించాలని అన్నారు.

# గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు..

**ప్రజాపక్షం/సోన్ :** పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువగా నష్టం కలిగించే వ్యాధి గాలికుంటు వ్యాధి.దీని నివారణకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నిరోధక టికాలను ఇవ్వడంలో భాగంగా శనివారం సోన్ మండలం లోని లోకల్ వెల్మల్ గ్రామంలో పశువైద్యాధికారి ఓం ప్రకాష్ పశువులకు గాలికుంటు వ్యాధీ నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది.అయన మాట్లాడుతూ వ్యాధి సోకిన పశువులు నోటి నుంచి సొంగ కారుతుందని,నోరు గిట్టల మధ్య పుండ్లు ఏర్పడి పశువులు చాలా నిరసించిపోతాయని వ్యాధి లక్షణాలున్న పశువుల నుండి పాలు తాగిన దూడలు మరణించే అవకాశం ఉందని అన్నారు.వీటి నివారణకు పశువుల పాకలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని



ఏడాదికి రెండు సార్లు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెవిఓ మురళి,ఎల్ఎస్ఏ సుప్రియ,సాయన్న,సురేందర్ పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

### ఎంపిడిఓ సురేష్



**ప్రజాపక్షం/ముత్తారం :** వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో సురేష్ అన్నారు.శనివారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరు వైపులా వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని, మొక్కలను సంరక్షించేందుకు తగిన చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికి, ఫీల్డ్ అసిస్టెంట్ కి సూచించారు.మొక్కలు నాటితే సరిపోదని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.మొక్కను సంరక్షించేందుకు కంచెలను ఏర్పాటు చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఒక్కటే పరిష్కారం అన్నారు. మనం నాటిన మొక్కలే వృక్షాలై మన భవిష్యత్తు తరాలకు ప్రాణ వాయువును అందిస్తాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తోపాటు ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామపంచాయతీ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన అఖిల్

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు సెయింట్ మేరీస్ విద్యార్థి అఖిల్ ఎంపికైయ్యాడు. ఈ నెల 18 న జరిగిన అండర్ 14 పెద్దపల్లి జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ పాఠశాల కు చెందిన కూకట్ల.అఖిల్ అత్యున్నతమైన ప్రతిభ కనబర్చి ముందు వరుసలో నిలిచాడు.జగిత్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికై పాఠశాలతోపాటు సుల్తానాబాద్ పేరు నిలబెట్టడం ఖాయమని పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.తమ విద్యార్థి కూకట్ల.అఖిల్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో ఆడేందుకు ఎంపిక కావడం పట్ల సెయింట్ మేరీస్ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ షౌరెడ్డి,



వ్యాయమ ఉపాధ్యాయులు కె.ప్రవీణ్, రాకేష్,లతోపాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

# స్వేరోస్ పైలాన్ ఆవిష్కరణకు తరలిరావాలి

**ప్రజాపక్షం/శంకరపట్నం:** ఈ నెల 27న సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో జరిగే స్వేరోస్ పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమానికి స్వేరోస్, స్వేరో అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని స్వేరోస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మాతంగి మారుతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వేరోస్ నెట్‌వర్క్ ఫౌండర్ సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు.



ఆవిష్కరణ అనంతరం వ్యాపార రంగంలో స్వేరోలు, అట్టడుగు వర్గాలు ఎలా వ్యాపారం చేయాలి?, ఎలా లాభాలు సాధించి ఆర్థికంగా ఎదగాలి? ప్రధానంగా బిల్డింగ్, బిజినెస్, ట్రాన్స్ ఫార్మింగ్ అనే అంశాలపై నిపుణులైన వ్యాపారవేత్తల ద్వారా సలహాలు , సూచనలు, అనుభవాలు తెలియజేస్తారని తెలిపారు.

# ఐటిఐలో అడ్మిషన్లు ప్రారంభం

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రభుత్వ ఐటిఐలో ఖాళీగా ఉన్న సీట్లకు 7వ దశ అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ సుజాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 18 నుండి 30వ తేదీ వరకు ఐటిఐతెలంగాణ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. 5 విడతలలో నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేయవలసిన అవసరం లేదని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్లికేషన్ ప్రింటెడ్ కాపీతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐటిఐ అడ్మిషన్స్ కొరకు హాజరు కావాలన్నారు. వాక్ ఇన్ అడ్మిషన్ అక్టోబర్ 19 నుండి 30వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు హాజరు కావాలని పేర్కొన్నారు.

# వాలీబాల్ పోటీల్లో హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/రామడుగు:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్ 14 వాలీబాల్ పోటీల్లో భాగంగా రామడుగు జిల్లా పరిషత్ హైస్కూల్ విధ్యార్థులు పాల్గొని రెండో స్థానంలో గెలుపొందారు. ఈ సంధర్భంగా విధ్యార్థులను పాఠశాల హెచ్ఎం పద్మజ, పిడి రూపారాణి, సీనియర్ క్రీడాకారులు పంజాల శ్రీనివాస్, సుంకె ఆశాలు ,బర్కత్ అలీ విధ్యార్థులను అభినందించారు.

# సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ;** జిల్లాలో ఈనెల 22వ తదేఈ నుండి నిర్వహించనున్న సదరం శిబిరాలను అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం శిబిరం నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు తమ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య సేవ కే ంద్రంలో దివ్యాంగత్వ పరీక్ష చేయించుకుని స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత దివ్యాంగత్వ ఆరోగ్య పరీక్ష పత్రాలతో శిబిరానికి హాజరు కావాలని తెలిపారు. ఈనెల 22వ తేదీన మానసిక వైకల్యం, 24న కంటిచూపు, 25న మూగ/చెవిటి, 29న ఎముకల సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు సకాలంలో హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఇన్‌చార్జి సిపిగా సింధూశర్మ

**ప్రజాపక్షం, నిజామాబాద్ ప్రతినిధి :**
జిల్లా ఇన్‌చార్జి సీపీగా కామారెడ్డి ఎస్పీ సింధూశర్మకు అదనపు బాధ్యతల అప్పగించారు. ఇక్కడ పనిచేసిన సీపీ కల్మేశ్వర్ కేంద్ర సర్వీసులకు బదిలీ అయిన విషయం తెలిసిందే. కాగా శనివారం ఆయన రిలీవ్ కావంతో ఈ నేపథ్యంలో తదుపరి సీపీని నియమించే వరకు సింధూశర్మకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

# పేదల పెన్నిధి వెలిచాల జగపతిరావు

## జగపతి రావు రెండో వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః**పేదల పెన్నిదిగా సీనియర్ కాంగ్రెస్ నేత దివంగత వెలిచాల జగపతి రావు చిరస్థాయిలో నిలిచిపోయారని కాంగ్రెస్ నాయకులు,ఆ పార్టీ కార్పోరేటర్లు, వెలిచాల రాజేందర్‌రావు యువసేన ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రముఖ తెలంగాణ ఉద్యమ కారుడు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు రెండో వర్ధంతిని శనివారం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు యువసేన ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్పోరేటర్లు, రాజేందర్‌రావు యువసేన ప్రతినిధులు జగపతి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడారు.నిరంతరం పేదల కోసం పరితపించిన మహా నేత జగపతి రావు అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. రాష్ట్రంలోనే కరీంనగర్ నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా అభివృద్దిలో తీర్చిదిద్దారని గుర్తు చేశారు. వెలిచాల జగపతిరావు అంటేనే టైగర్‌గా పేరు గడించారని, ఉదార స్వభావంతో అందరి మదిలో చిరస్మరణీయులుగా జగపతిరావు నిలిచారని గుర్తు చేశారు.పేదల పెన్నిధిగా తుది శ్వాస విడిచే వరకు నిరంతరం వారి సంక్షేమ లక్ష్యంగా పనిచేశారని చెప్పారు. జగపతిరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ ఆయన అడుగు జాడల్లో ముందుకు నడవాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యానారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్‌రెడ్డి, వహాజుద్దీన్, తిరుపతి గౌడ్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కార్పోరేటర్లు సరిళ్ల ప్రసాద్, కాశెట్టి లావణ్య శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్, ఆకుల పద్మ ప్రకాష్, ఆకుల నర్మద నర్సయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, పిట్టల వినోద శ్రీనివాస్, నేతికుంట యాదయ్య, మెండి శ్రీలత చంద్రశేఖర్, కోటగిరి భూమాగౌడ్, హర్ష కిరన్మయి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి అశోక్‌రావు, తుమ్మన పెల్లి శ్రీనివాసరావు, రోళ్ల సతీష్, వెలిచాల రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు గుర్రాల రాజేశ్వర్‌రెడ్డి, కొండ పరశురాం గౌడ్, గుమ్మడి రమేష్, తడకపెల్లి రవీందర్, గొట్టిముక్కల బ్రహ్మాచారి, సంకినేని రానప్రతాప్, కందుల సాగర్ తదితరులున్నారు.

# సర్వేంద్రియానం నయనం ప్రధానం

**ప్రజాపక్షం/ మంచిర్యాల :** మానవ శరీరంలో అన్ని అవయవాల కంటే కండ్లు ప్రధానమైనవి శ్రీ చైతన్య పాఠశాలల జోన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్ అన్నారు. శనివారం స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య ప్రిన్సిపల్ ఆయూబ్ అధ్యక్ష తన ప్రతిమ హాస్పిటల్, డాక్టర్ ప్రతిమలతో కలిసి కంటి సంరక్షణ ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్కూల్ విద్యార్థులు ఇందులో పాల్గొనగా వారికి కంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు కండ్లను రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ నాగరాజుఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కళా ఉత్సవ్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**నిర్మల్ పట్టణంలోని జెవిఎస్ఆర్ హై స్కూల్ శాంతినగర్ నిర్మల్యందు ఘనంగా జిల్లాస్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రవీందర్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏ కలలో నైపుణ్యం ఉంటుందో దానిని సాధన చేయాలని తెలిపారు.జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయిలో పాల్గొని జిల్లా పేరును నిలపాలని తెలిపారు.ప్రథమ స్థానంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు జానపద గీతాలు,జానపద నృత్యాలు,చిత్రలేఖనం,సంగీత వాయిద్యం,ఏకపాత్రాభినయం,కథ రచన వంటి అంశాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ నరసయ్య,సిద్ధ పద్మ,జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్,పాఠశాల ప్రిన్సిపల్ మణి కుమారి,న్యాయ నిర్ణీతలు నవ్య,నాగరాజు,విశ్వనాథ్ వర్మ,పోతన్న రఫిక్ ఎర్రన్న దేవి,ప్రియ,వనజ వివిధ పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా ఎక్కువగా వాడితే చీడపీడలు..



**ప్రజాపక్షం/కుంటాల :**రైతులు పంటలకు యూరియాను మోతాదుకు మించి వాడితే దుష్ప్రభావాలు,చీడపీడల ఉధృతి ఎక్కువగా ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ అన్నారు.శనివారం కుంటాల మండల కేంద్రం శివారులోని కౌలురైతు గాజుల గోపిచంద్ పత్తి పంట క్షేత్రాన్ని పరిశీలించారు.రైతులు సమగ్రవ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా అధిక లాభాలను పొందవచ్చని తెలిపారు.వచ్చే రబ్బీ సీజన్ లో మొక్కజొన్న పంటలలో రైతులు ఎకరానికి 5 నుండి 8 బస్తాలు యూరియా వాడకం చేస్తున్నారని,మొక్కజొన్న లో ఎకరానికి నాలుగు బస్తాలు నత్రజని వేసుకోవల్సి ఉంటుందని,ఒక్కసారి నానో యూరియా స్ప్రే చేస్తే సరిపోతుందన్నారు.5 ఎకరాలు మొక్కజొన్న వేసే రైతులు ఒక ఎకరం డెమో ప్లాట్ పద్ధతిలో సాగు చేసి దిగుబడి అంచనా చెసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఏ వీణ,ఏవో విక్రం,ఏ ఈ ఓ శ్రీనివాస్ గణేష్ హరిత రిలయన్స్ ఫౌండేషన్ సి.ఆర్.డి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# హైరిస్క్ గ్రూప్ ప్రజలను ఆదుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూరి సునీత కుంచాల




**ప్రజాపక్షం, నిజామాబాద్ అర్బన్ :**హైరిస్క్ గ్రూప్ ప్రజలను ఆదుకోవాలని వారిని సమాజంలో గౌరవప్రదంగా బతికేలా చూడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. శనివారం జిల్లా కోర్టు భవనాల సముదాయంలో పిపి గంగారెడ్డి సమావేశ మందిరంలో జాతీయ, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సహకారంతో స్నేహ సొసైటీ నిర్వహణలో మహిళా సెక్స్ వర్కర్లు, పురుష సెక్స్ వర్కర్లు, ట్రాన్స్‌జెండర్లకు డ్రై ఫుడ్‌ను వితరణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. సమాజంలో గౌరవించేలా ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించతలపెట్టామన్నారు. అంతేగాకుండా వీరి ఆరోగ్య పరిరక్షణకు వీరి సమ్మతి మేరకు ఆరోగ్య సదస్సును నిర్వహించనున్నామన్నారు. అంతేగాకుండా వీరి ఆరోగ్య పరిరక్షణకు వీరి సమ్మతి మేరకు ఆరోగ్య సదస్సును నిర్వహించనున్నామన్నారు. ఈ సందర్భంగా హైరిస్ గ్రూప్ వారికి డ్రై పుడ్ అందజేశామన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ న్యాయమూర్తి శ్రీకాంత్‌బాబు, సూపరింటెండెంట్ పురుషోత్తంగౌడ్, కోర్టు సిబ్బంది స్నేహ సొసైటీ ఎయిడ్స్ కంట్రోల్ సిబ్బంది, సెక్స్ వర్కర్లు, ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు.

# పదోన్నతి ద్వారా బాధ్యత పెరుగుతుంది

## పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధిః** పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఏఎస్ఐగా పదోన్నతి పొందిన 06 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) అభినందించి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ. పెరిగిన బాధ్యతనుక్రమశిక్షనతో నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చ ని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రా జు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివా స్లు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారు ల సంఘం అధ్యక్షులుబోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు వినతి..

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** తెలంగాణలోని వివిధ దేవాలయాలలో హిందూ దేవతా విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ తరపున జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి , నగర, జిల్లా నాయకులు భజరంగ్ దళ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని సామాజిక కార్యకర్త తావుటు రాంచంద్రం తెలిపారు.

# బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మోర్తాడ్ నుంచి బదిలీపై వెల్లడంతో ఆ స్థానంలో ధర్పల్లి గ్రామ పంచాయతీ నుంచి బదిలీపై వచ్చిన కార్యదర్శి సైఫోద్దీన్, మోర్తాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని వివిధ విధులలో తిరిగి గ్రామ ప్రజలను కలిసి గ్రామ ం లోపంచాయతీకిసంబంధించినసమస్యలనుఅడిగితెలుసుకున్నారు.

# పేకాట ఆడుతున్న 8 మంది అరెస్ట్

**ప్రజాపక్షం/పిట్లంః** పిట్లం మండలంలోని చిల్లర్గి గ్రామ శివారులోని గొల్లగుట్ట అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పిట్లం ఎస్సై రాజు తన పోలీసు బృందంతో కలిసి శనివారం పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న నగదు, ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లను సైతం స్వాదీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెళ్ళడించారు. గ్రామాల్లో ఎవరైనా పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలుగోప్యంగాఉంచబడతాయనిపేర్కొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలంటే లెక్కలేదా ?




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ;**విద్యార్థుల ప్రాణాలతో ఆర్టీఏ అధికారులు చెలగాటం ఆడుతున్నారని ఏబీవీపీ హిందూ విభాగ్ కన్వీనర్ కైరి శశిదర్ అన్నారు.శనివారం రోజు నిర్మల్ పట్టణ కేంద్రంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు ఆటోలో 15 మంది వెళ్లిన ఆర్టీఏ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు.ప్రమాదలు జరుగుతున్న పట్టింపు లేదు అని స్కూల్ బస్సులకు ఫిట్నెస్ లేకుండా నడుపుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు.ప్రవేట్ పాఠశాల యజమానియాల నుండి అందిన కాడికి దండుకుంటున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే ఆర్టీవో కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో దినేష్,సన్నీ,దుర్గా,దాస్ ఉన్నారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

**ప్రజాపక్షం/మాక్లూర్;**నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామానికి చెందిన లబ్దిదారులైన ఒరగంటి లక్ష్మి కి 30 వేల రూపాయలు, వర్ష కొండ రాజుబాయికి రూ. 18,500, తోట శ్రీలతకు రూ. 14,500, సోనాల రాధకు రూ. 9 వేలు సిఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం అందజేశారు. నిజామాబాద్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత కార్యాలయంలో గత సంవత్సరం ఆసుపత్రికి సంబంధించిన బిల్లులను సిఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తుచేయడంతో వచ్చిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ మగ్గరి హన్మాండ్లు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కల్వకుంట్ల కవిత చొరవతో ఇప్పటికి దాదాపు 200 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను తన ఆధ్వర్యంలోలబ్దిదారులకు అందించడం జరిగిందని, ఆమెకు ఎల్లవేళలా మనస్ఫూర్తిగా దన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

# హైడ్రా పేరుతో పేద ప్రజలను రోడ్డున పడేస్తున్నారు

ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని విడుదల చెయ్యాలి

మాజీ మంత్రి కొప్పుల, కోరుకంటి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ప్రజలను నమ్మించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేసారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఘాటుగా విమర్శించారు. శనివారం రోజున పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జనగామ గ్రామ శివారులోని గోదావరి నది ఇసుకలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలసి వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విన్నూత నిరసన తెలిపారు. అక్కడే కూర్చొని రైతులతో భోజనం చేసారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ లు మాట్లాడుతూ... అబద్దపు హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను, అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఇటీవలి కాలంలో గోదావరి నది పూర్తి స్థాయిలో ఎడారిగా మారడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేయకపోవడంతో గోదావరి నదిలోకి నీరు రావడం లేదని వెంటనే ఎల్లంపల్లి నుండి నీటిని విడుదల చేయడం ద్వారా సుందిళ్ల, అన్నారం, కన్నెపల్లి బ్యారేజీలు నిండుకుంటాయని దీంతో రైతులకు పూర్తి స్థాయిలో నీరు అందుతుందని అన్నారు. గతంలో గోదావరిలో నీరు ఉన్న సమయంలో రైతులు మోటార్ల ద్వారా నీటిని తీసుకునే వారని స్పష్టం చేసారు. పొలాలు కోతకు వచ్చిన సమయంలో గోదావరిలో చుక్క నీరు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టుల రిపేరు పేరుతో నీటిని వదలకుండా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో గోదావరి నదిలు నిండు కుండల ఉన్నాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వంలో గోదావరి నదిలు ఎడారిగా మారుతున్నాయని విమర్శించారు. ఇప్పటికే హైడ్రా పేరుతో ఎంతో మంది పేద ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డున పడేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఖరి వాళ్ళ అన్ని వర్గాల ప్రజలు గోస పడుతున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎవరు అడగని పనులను చేస్తూ దుర్మార్గమైన పాలనా సాగిస్తున్నారని విమర్శించారు. ఎంత సేపు కేసీఆర్ ను బదనాం చేసే విధంగా మాట్లాడటం తప్ప ప్రజా సమస్యలపై మాట్లాడటం లేదాని తెలిపారు.

## గుర్తు తెలియని మహిళ శవం లభ్యం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో ఓ గుర్తు తెలియని మహిళ శవం లభ్యమైంది. ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులో గల పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ముందు రథం చెరువులో ఓ 55నుంచి 60 సంవత్సరాల వయస్సు గల మహిళ శవం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని పరిశీలించి గుర్తు తెలియని మహిళగా కేసు నమోదు చేశారు. శవాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. మృతురాలు 55 నుంచి 60 సంవత్సరాల వయస్సు ఉంటుందని, ఎవరైనా తప్పిపోయి ఉంటే గాని సదరు మహిళ వివరాలు తెలిస్తే ఎడపల్లి పోలీసులకు తెలపాలన్నారు.

## ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన చిన్నారి వెంగళ హర్షిత ఈ మధ్య కాలంలో తండ్రి అకాల మరణం చెందడంతో అంతకుముందు తల్లి మరణించడంతో అనాధగా మిగిలిన చిన్నారికి మిర్యాలగూడ జెఎన్టియుసిలో సివిల్ ఇంజనీర్ చదువుకునే అవకాశం రాగా ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆర్థిక సహాయం కావాలని అడగక సుల్తానాబాద్ పట్టణానికి చెందిన. శ్రీనివాస్ బ్యాంగిల్స్ స్టోర్ వారు వాసాల శ్రీలత శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పెద్ద మనసుతో చిన్నారి చదువు కోసం ఐదు వేల రూపాయలు నగదు అందించడం జరిగినది వారికి ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పొట్నాలరమేష్,వెంగళరమేష్ పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రభుత్వంచే ఏర్పాటు చేసిన ధాన్యం

కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలి




**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :** పభుత్వంచే ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని అమ్మాలని మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ ఎన్.అపర్ణ అన్నారు. శనివారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) నిజామాబాద్ ఆధ్వర్యంలో శ్రద్ధానంద్ గంజ్ మార్కెట్ యార్డులో ప్రభుత్వంచే ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించబడిందని రైతులు ఈ కేంద్రంలో తమ ధాన్యంను అమ్ముకోవాల్సిందిగా కోరుతున్నామని మార్కెట్ కమిటీ సెలక్షన్‌గ్రేడ్‌సెటరీఎన్.అపర్ణతెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశ్యంతో కొనుగోలుకేంద్రాలుఏర్పాటుచేయటంజరుగుతుందని అట్టికొనుగోలుకేంద్రాల్లోని రైతులు అమ్మి లాభాలు పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది, మెప్మా సిబ్బంది, దడ్వాయిలు సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి జాగృతి సేన అధ్యక్షుడిగా తోట నరేందర్

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కమ్మనూర్ గ్రామ నివాసి తోట నరేంధర్ ని ఉత్తర తెలంగాణ జోన్ బీసి జాగృతి సేన ఇంచార్జ్ జంగం సంతోష్‌కుమార్ నియామక పత్రం అందజేసి అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా తోట నరేంధర్ మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం ముందు ఉంటానని , బీసీలు రాజ్యాధికారం వైపు ప్రయాణించాలని బీసీల అన్ని కులాల ఐక్యత ఐక్యమత్యం ఎకదాటిపైకి రావాలని సీటు మనవే ఓట్లు మనవే మనం ఎంతో మన వాటా అంత అని తోట నరేంధర్ తెలిపారు. జాతీయ బీసి దళపతి ఆర్ కృష్ణయ్య కి, తెలంగాణ రాష్ట్ర బీసి జాగృతి చెందిన అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్‌కి , తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్‌కి, ఉత్తర తెలంగాణ జోనల్ ఇంచార్జ్‌జంగం సంతోష్‌కుమార్‌కి, జాతీయ రాష్ట్ర జిల్లా మండల గ్రామ బీసి వాదులు అందరికి తాన నియమానికి అందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధిహామీ గ్రామ సభలు



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోన జూలపల్లి, గుండారం గ్రామాల్లో 202528 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి గ్రామ సభలు ఆయా గ్రామ పంచాయతి కార్యాలయాల ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉపాధిహామి పథకంలో చేపట్టే పనుల గుర్తింపుపై చర్చించారు.ఇప్పటి వరకు మండలంలోని గొల్లపల్లి, పేరపల్లి, రొంపికుంట, నాగారం, సిద్దిపల్లె, పెంచికల్పేట, గుండారం. జూలపల్లి గ్రామాల్లో ఉపాధిహామి గ్రామ సభలు నిర్వమించడం జరిగింది. ఇక కమాన్ పూర్ మండల కేంద్రంలో మాత్రమే ఉపాధిహామి పనుల గుర్తింపు గ్రామ సభ నిర్వహించాల్సి ఉంది. సోమవారం కమాన్పూర్ గ్రామ పంచాయతి కార్యాలయం ఆవరణలో ఉపాధిహామి గ్రామ సభ నిర్వాహణతో మండలంలో ఉపాధిహామి గ్రామ సభల్లో పనుల గుర్తింపు ప్రక్రియ ముగియనుంది. ఈ ఉపాధిహామి గ్రామ సభల్లో ఎంపీడీవో లలిత, ఏపీవో లావణ్య, పంచాయతి కార్యదర్శులు అంబటి శంకర్, బచ్చల ప్రసాద్, టీఏ ఎం. అఖిలతో పాటు రైతులు, కూలీలు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ స్కూల్‌లో మాక్‌పోలింగ్



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు జమ్మికుంటలో ప్రజాస్వామ్యం ఎన్నికలు అవగాహన నిమిత్తం విద్యార్థులకు మాదిరి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, విద్యార్థుల భాగస్వామ్యం, విలువులు, నైతికత , నవసమాజ నిర్మాణంలో ఓటరు బాధ్యత ప్రత్యక్ష అనుభూతి చెందిన ఎన్నికల సిబ్బందిగా వ్యవహరించిన విద్యార్థులు అనుభూతి పొందారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదానందం, సంతోష్, రవీందర్‌రెడ్డి, స్రవంతి, యేసుమని, శ్రీనివాస్, స్వామి, లక్ష్మి , వనజ, సమ్మయ్య, సంపత్, జ్యోతి, శైలజ, పద్మ, ప్రభాకర్, ప్రేమలత, శ్రీనివాసరావు, త్రివేణి, వరదరాజులు, తిరుమల, మీనాక్షి ఎల్లయ్య, శైలజ, స్వరూపతో పాటు తదితరులున్నారు.

## పార్థివదేహానికి నివాళులు

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని కేషనపల్లి గ్రామంలో కసివోజుల వీరేశం మరణించగా వారి పార్థివదేహానికి నివాళులర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం వారి వెంట కేషనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు

పెద్దపల్లి డిఇఒ మాధవి



**ప్రజాపక్షం/ముత్తారం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తుందని పెద్దపల్లి డిఈవో మాధవి అన్నారు. ముత్తారం మండలంలోని పోతారం జడ్పిహెచ్ఎస్ను శనివారం డిఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన తయారు చేసే గదిని పరిశీలించారు. పాఠశాలలోని రి జిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను నేరుగా కలిసి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు, నాణ్యమైన విద్య, నాణ్యమైన ఉచిత మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులు వీటిని వినియోగించుకొని కష్టపడి చదవి ఉన్నత స్థానాలను చేరుకోవాలని సూచించారు. డిఈవో మాధవి వెంట ముత్తారం ఎంఇవో ఓదెలు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ఎస్‌సి కాలనీ వాసులు శనివారం డిమాండ్ చేశారు. 45 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పశువులు పాఠశాల ఆవరణలో తిరుగుతూ పరిసరాలను అశుభ్రంగా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం సైతం శిథిలావస్థకు చేరుకుందని దానిని పునర్నిర్మించి పాఠశాల ప్రహరీ నిర్మిస్తే విద్యార్థులకు మేలు జరగడంతో పాటు పాటు గాంధీ విగ్రహం రక్షించబడుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రహరీ నిర్మించాలని ఎస్‌సి కాలనీ వాసులు కోరారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ఎండపల్లి :** ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ అభిమాని దేవి నాగేందర్ దివ్యాంగుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం రోజునవారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగేందర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సింహాచలం జగన్, కృష్ణారెడ్డి, మైలారపు సతీష్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి,రక్షణపై అవగాహన

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థల) జె. అరుణశ్రీ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి శ్రీ. ఎన్. వేణుగోపాల్,జిల్లా పర్యవేక్షకులు శ్రీ.కె. రాజయ్య జిల్లా సంక్షేమ కార్యాలయం నందు ట్రాన్స్ జెండర్లకు స్వయం ఉపాధి, విద్య, ఆరోగ్య,గృహ సంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తూ జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు రక్షణ,సౌకర్యాలు కల్పిస్తామని సూచించారు. అదేవిధంగా జిల్లా మహిళ సాధికారత కేంద్ర బృందం సమాజంలో ట్రాన్స్ జెండర్లు ఎదుర్కుంటున్నటువంటి లింగ వివక్షత పట్ల ఎదుర్కుంటున్న సమస్యలపై, సామాజిక భద్రత, ఆర్థిక నిర్మూలన, స్వచ్చత, పరిసరాల పరిశుభ్రత, బ్యాంక్ రుణాలు, జీవిత భీమలు, ఆధార్ కార్డు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీడీపీవో ఆర్. అలేఖ్య , పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీ. కె. అనిల్ కుమార్, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ కౌన్సిలర్ సి.హెచ్. సమత, ట్రాన్స్ జెండర్స్ జిల్లా అధ్యక్షురాలు కామేశ్వరి, కావ్య, సాలోని, లాస్య, అలకనంద, ధరణి దుర్గా పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతుకు గాయాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యుత్ షాక్‌తో ఓ యువరైతు గాయపడిన సంఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన కుక్కల సాగర్ తన పొలంలో బోరుమోటారు నడవకపోవడంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి పరిశీలించాడు. ఫ్యూజ్ వైర్ తెగిపోవడంతో మరమ్మతు చేస్తున్న క్రమంలో విద్యుత్తు షాక్ గురై తీవ్ర గాయాలయ్యాయి. విద్యుత్తు షాక్ గురైన సాగర్ ని చుట్టుపక్కల రైతులు వెంటనే ఓ ప్రైవేట్ వాహనంలో చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సాగర్ పరిస్థితి నిలకడగానే ఉందని వారి బంధువులు తెలిపారు. చేతి ముఖం భాగంలో కరెంట్ షాక్ గురై చర్మం కాలినట్లు తెలిపారు.

## ఇంటికి వేసిన తాళం వేసినట్లె..చోరీకి పాల్పడ్డ దొంగలు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మరాటి లచ్చవ్వ లచ్చయ్య ఇంట్లో శనివారం చోరి జరిగింది.భాధితుడు పోలీసులకు ఇచ్చిన పిర్యాదు ప్రకారం వేసిన తాళం వేసినట్లే ఉంది కాని దొంగలు దొడ్డిదారిన వచ్చి దొంగతనం జరిగిందని భాధితులు తెలిపారు .ఉదయం పదకొండు గంటలకు తాళం వేసి సిరిసిల్లాలో ఉంటున్న తమ పెద్దకూతురు దగ్గరికి శుక్రవారం రాత్రి వెళ్ళా రు.ఉదయం ఇంటికి వచ్చిచూసే చూ డగా బీరువా తాళం పగలగొట్టి ఉందని ఒ కగ్రాం బంగారు ఉంగరం,రెండుతులాల మొలతాడు,వెండి బ్రాస్లెట్ కనిపించలేదని పిర్యాదు కాగా ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## భీమ్ వర్ధంతి..



**ప్రజాపక్షం/నేరడిగోండః**మండల కేంద్రంలో కొమరం భీమ్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించి కొమురం భీం వంశస్థులు కుమ్మరం కేశవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగాబోథ్‌నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ పాల్గొని మాట్లాడుతూ ఆదివాసులు గిరిజనుల కోసం ఎన్నో పోరాటాలు జరిపిన మహనీయుడు ఆ పోరాటాలను స్పూర్తిగా తీసుకొని నేడు జీవనం కొనసాగించాలని వారి పోరాటాల స్పూర్తి మన పోడు భూముల వ్యవసాయం ఐటీడీఏ ల ద్వారా అభివృద్ధి నిధులు ప్రభుత్వాలు మంజూరుచేయడంజరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయి సెంటర్ సార్ మేడి ఆత్రం గంగారాం,ఉపసర్మెడి నాయక్ పోడ్‌మండలఅధ్యక్షుడు పేరుమండ్ల గంగాధర్,తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షుడు తొడసం శంకర్,ఆయా గ్రామాల పట్టిలు దేవరీసర్పంచ్లు ఎంపీటీసీలు,ఆయా పార్టీల నాయకులుప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలని వినతి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ అరుణాశ్రీ కి వినతి పత్రం ఇచ్చినట్లు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించిన అనంతరం మాట్లాడుతూ అమ్మో నేను పోను ప్రభుత్వాసుపత్రికి అన్న చందంగా ఆస్పత్రిలో బిపి షుగర్ మాత్రలు అందుబాటులో లేవని అలాగే ఆసుపత్రి సూపర్డెంట్ రమాదేవి నిర్లక్ష్యంతో ఆసుపత్రిలో వైద్య సేవలు బంద్ అయ్యా అన్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి కి దాదాపు చుట్టుపక్కల ఉన్న 5 మండలాల గ్రామీణ ప్రాంతాల నుండి వస్తున్న నిరుపేద ప్రజలకు సరైన వైద్యం అందించలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు , వివిధ రోగాలు అనగా బీపీ షుగర్ వంటి మాత్రలు సరిపోయేంత ఇవ్వలేకపోవడంతో వారు ప్రభుత్వాసుపత్రి చుట్టూ రెండు రోజులకు ఒకసారి రావాల్సి వస్తుంది.అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి డెలివరీ చేయించుకోవాల్సిన గర్భిణి స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రి అంటేనే భయపడి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డెలివరీ చేయించుకుంటే లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయి మూడు పడకల ఆసుపత్రి అయినా వైద్యం అందడం లేదు కావున ఇప్పటికైనా సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు సకాలంలో అందించి నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరుతూ ఇదంతా సూపర్డెంట్ రమాదేవి గారి నిర్లక్ష్యంతోనే జరుగుతుందని ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సతీష్ మహారాజ్, ఏదుల శంకరయ్య మహారాజ్,వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్యాదాసి రాజు, మారుపాక రమేష్ , కన్నూరి ప్రభాకర్, క్యాదాసి రమేష్, ప్రవీణ్‌పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్, జూలపల్లి, రొంపికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 7వ, 8వ తరగతులు చదువుకునే విద్యార్థులకు యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం స్కూల్ బ్యాగులు, డిక్షనరీలు, నోట్ బుక్స్, కంపాక్స్ బాక్సు అందజేశారు. ఈ యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా క్రమాన్పూర్ మండలంలోని కమాన్పూర్, జూలపల్లి, రొంపికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించే విధంగా విద్యార్థులకు ఉపయోగపడే.. వస్తువులను అందజేస్తు వస్తున్నారు. ఇదే క్రమంలో ఈ ఏడాది కూడా ఈ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విరుపేద విద్యార్థులకు ఆర్థికంగా ఉపయోగకరమైన వస్తువులను అందజేస్తూ వారిని ప్రోత్సహించాలనే సంకల్పంతో యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ ప్రతి ఏడాది విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను అందజేయడం జరుగుతుందని ఆ ఆర్గనైజేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ వాలింటీర్లు గులుగం రజిత, మహేష్, శరత్, శ్రీకాంత్, అరుణ్ తేజలతో పాటు ప్రధానోపాధ్యాయురాళ్లు సరళ, సుజాత, నిర్మల జ్యోతి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు గసిగంటి రమేష్, రాజేశ్వర్రావు, సతీష్, సుధాకర్, విఠల్రావు, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, పరిమళదేవి, శంకర్, భరత్, సంభయ్య, నసీజ్ అబ్దుల్ పాషా, రఘు, శిరోమణిలతో పాటు తదతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరికీ అపార్ నెంబర్




**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల కోమటి కొండాపూర్ లో జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థులు అపార్ నెంబర్ పొందడం కొరకు తల్లిదండ్రులు యొక్క సమ్మతి తీసుకోవడం అంగీకార పత్రాలు పంపిణీ చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ అపార్ ఐడి అనేది 2020 జాతీయ విద్యావిధానం ప్రకారం భారత దేశంలోని విద్యార్థులందరి కోసం రుపొందించిన జీవితకాలం ప్రత్యేక 12అంకెల గుర్తింపు వ్యవస్థ ఇది. దీని ద్వారా విద్యార్థుల అకాడెమిక్ పురోగతినిట్రాక్ చేయడం,వారి అభ్యసన ప్రయాణంలో వారి విద్యను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడడం, విద్యార్థులు తమ అకడెమిక్ రికార్డులను ఎక్కడి నుండైనా ఎప్పుడైనా యాక్సెస్ చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, నర్మద, రాణి, జ్యోష్నలు పాల్గొన్నారు.

## సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తి వేయాలని అంబేద్కర్‌కు వినతి

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** అన్ని వర్గాలకు 50 శాతం రిజర్వేషన్ మించకూడదని చెప్పిన సుప్రింకోర్టు ఉత్తర్వులను సాకుగా చూపిస్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యహరిస్తున్న రిజర్వేషన్ల విషయంలో సీలింగ్ రిజర్వేషన్ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా శనివారం మంచిర్యాలలో బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ బిసి హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, అన్ని వర్గాలకు కలిపి యాభై శాతం రిజర్వేషన్ మించకూడదని చెప్పిన సుప్రింకోర్టు ఉత్తర్వులను సాకుగా చూపిస్తున్న ప్రభుత్వాల వైఖరిని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. 78 సంవత్సరాల ప్రజాస్వామ్యంలో అనేక సార్లు రాజ్యాంగ సవరణ చేసిన కేంద్ర ప్రభుత్వాలు బిసిలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించడానికి స్థానిక సంస్థల బిసి రిజర్వేషన్లను 50 శాతం పెంచాలని ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో తమకు రావాల్సిన వాటా ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అగ్రకులాలకు రాజ్యాంగ సవరణ చేసి ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి పంచాయితి నుండి పార్లమెంటు వరకు తమ వాటాను తమకే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, శాఖపూరి భీం సేన్ నాయకులు పంపరి వేణుగోపాల్, కీర్తి, చంద్రమౌళి, పాల్గొన్నారు.

## యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కంది శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః**తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా యూత్ విభాగం ప్రధాన కార్యదర్శిగా కంది శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్‌రెడ్డి కరీంనగర్‌లో నూతన నియామకాలను చేపట్టి పత్రాలను అందజేశారు. జిల్లా అధ్యక్షుడిగా గంకిడి శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంది శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కర్ర అశోక్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కాంతాల ప్రశాంత్‌రెడ్డిలను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ సంధర్భంగా తమ నియామకమైన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏనుగు సంతోష్ రెడ్డి,తిరుపతిరెడ్డి,లింగారెడ్డి, రెడ్డి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర సహాధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవిరెడ్డి స్వప్నరెడ్డి, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు,గ్రామస్తుల హర్షం

**ప్రజాపక్షం/చందుర్తి :** మండలం లోని మూడపల్లి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు.వర్షాలు పడిన ప్రతి సారి గ్రామంలోకి రావడానికి తీవ్ర ఇబ్బంది గా ఉందని,లో లెవల్ వంతెనను హై లెవల్ వంతెన గా మార్చలని గత ప్రభుత్వం లో ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోలేదన్నారు.ప్రజా నాయకుడు ఆది దృష్టికి సమస్య ను తీసుకెళ్ళడమే తరువాయి గా నిధులు మంజూరు చేయడం సంతోషకరం అన్నారు.గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యకమం లో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చంటి ఏసుదాసు,ఫ్యాక్స్ ఉపాధ్యక్షులు పుల్కం మోహన్, డైరెక్టర్ పుల్కం లచ్చయ్య,బానాల రవీంధర్ రెడ్డి,నేరేడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి హేయమైనచర్య..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట ;**ఇల్లెందులో నాగరాజు ఆదాబ్ హైదరాబాద్‌లో రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో అతడిని చితకబాదటం హేయమైన చర్య అని మానవహక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామోజిదేవరాజు,జిల్లా ఉపాధ్యక్షులు కొండ్లెపు జగదీశ్వర్ మండిపడ్డారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న నాలుగో స్థంభంగా ఉన్నవారికికీడు జరిగితే సహించిది లేదని దీనికి భాధ్యులైన వానిని కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రింకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం సుమోటోగా తీసుకుని నిందితులను చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.పోలీసులు ,అధికారులు దుండగులను,సహకరించకుండా సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు.జర్నలిస్టులపై హత్యాయత్నం,అక్రమకేసులు పెట్టడం లాంటి చర్యలను కోర్టులు పరిగనణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల భద్రత కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.ఎల్లారెడ్డిపేట మండల ఐ.జేయూ స భ్యులు తీవ్రంగా ఖండించారు.

## దేవస్థాన చైర్మన్‌గా అవకాశం ఇవ్వాలి



**ప్రజాపక్షం/ఇల్లందకుంటః**గత పది సంవత్సరాలుగా పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలోనూ సేవలు చేశానని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నానని గడ్డి శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులకు కాకుండా పార్టీని నమ్ముకున్న తనకు సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్‌గా అవకాశాం ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా అధిష్టానం కష్టకాలంలో పార్టీని నడిపించిన నాయకులకే న్యాయం చేసి పదవులు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ధాన్యాన్ని శుభ్రపరిచి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ధాన్యాన్ని శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు రైతులను కోరారు. ఈ సం దర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శనివారం సోయబీన్ కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డిఎం ఎం.డి. హబీబ్, విండో చైర్మన్ బద్దం గోపితో కలిసి చైర్మన్ రాజు ప్రారంభించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యాక్షులు ఎలాల వెంకట్ రెడ్డి, ఎవో రాజ్ కుమార్, మార్కెట్ సీఈవో నీరటి సురేందర్, సింగిల్ విండో సిఈఓ మంత్రి సతీష్ కుమార్, ఏఈవో వినోద్, రాజేందర్, గూడ మంజర్ల నవ్య రాజు, నాయకులు నేమూరి సత్యనారాయణ, సుగుణాకర్ రావు, దూదిగాం గంగాధర్, వాల్గొట్ నరేష్, రాజేశ్వర్ రెడ్డి, వెంకట్, దేశెట్టి జీవన్, లింగారెడ్డి, శ్రీనివాస్, కాట దశరథ్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అవకతవకలపై విచారణ జరపాలి

**ప్రజాపక్షం/బోధన్:**తెలంగాణ యూనివర్సిటీ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని కోరుతూ అఖిల భారత ప్రగతి శీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్ మాట్లాడుతూ... సెమిస్టర్ పరీక్ష పత్రాలు దిద్దడంలో ప్రొపెసర్ లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇంప్రుమెంట్ పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సంఘం నాయకులు రవి తేజ, కీర్తన, అమూల్య, వెంకటేష్, కార్తీక్, మనీషా, అరుణ్, నరసింహపాల్గొన్నారు.

## మద్దతు ధర ఇస్తాం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు ఎనిమిది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని బొప్పాపూర్ ఏఎంసీ సబేర బేగం,సింగిల్విండో చైర్మెన్ కృష్ణారెడ్డి విలేకరుల ప్రకటన చేశారు.శనివారం వారు మాట్లాడా రు. తాలు,మట్టిపెల్లలు లేకుండా రైతులకు మద్దతు ధర ఇస్తామని రైతులకు హామి ఇచ్చారు.వడ్ల కొనుగోలు సెంటర్‌లలోకి తీసుకువచ్చిన వారికి ప్రభుత్వం నిర్ణయించిన ధరను చెల్లిస్తామన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ డైరక్టర్లు,నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి స్టడీ కార్నర్ దోహదం చేస్తుంది



**ప్రజాపక్షం /రామగిరి:** ఒక విద్యార్థి అభివృద్ధికి స్టడీ కార్నర్ ఎంతగానో దోహదం చేస్తుందని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. శనివారం రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మల్క రాంకిషన్ రావు తన మిత్రులు తులసీరావు, డా. రవితేజ, శ్యాంల సహకారంతో పదో తరగతిలోని 23 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2200 చొప్పున మొత్తం రూ.50,800 విలువ గల స్టడీ కార్నర్ కొనుగోలు చేసి శనివారం పాఠశాల ఆవరణలో డీఈవో చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుడు విద్యార్థులకు కేవలం పాఠాలు చెప్పడమే తన బాధ్యత అని గాకుండా వారి అభివృద్ధి కోసం ఇలాంటి సహకారం అందించడం పట్ల అభినందించారు. పదో తరగతి విద్యార్థులకు ఈ స్టడీ కార్నర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చదువులో రాణించేందుకు దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం లూర్దు మేరి, ఉపాధ్యాయులు రాంకిషన్ రావు, శ్రీనివాస్, సంపత్ కుమార్, గీతారాణి, మంగ, స్వరూపరాణి, శ్రీదేవి, శ్రీనివాస్ తోపాటు గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎటిసి కేంద్రాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు క్షేత్రస్థాయిలో పరిశీలన



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న అడ్వాన్స్‌డ్, టెక్నాలజీ సెంటర్స్ (ఎటీసీ) నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సంబంధిత అధికారులకు సూచించారు. నగరంలోని శివాజీనగర్‌లోని ప్రభుత్వ బాలుర, బాలికల ఐటిఐ ప్రాంగణాలలో నూతనంగా నిర్మిస్తున్న ఏటీసీ భవన సముదాయాల నిర్మాణ పనులను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయని అధికారులను ప్రశ్నించారు. మరో మూడు మాసాలలో ఏటీసీ కేంద్రాల భవన సముదాయాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే తొలి విడతగా మంజూరి లభించిన నిజామాబాద్, బోధన్, కమ్మర్‌పల్లి ఐటిసిలలో ప్రవేశాలు చేపట్టినందున వీటి భవన నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వారం సంబంధిత శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి సైతం నిర్మాణ పనుల పరిశీలనకు విచ్చేసే అవకాశాలున్నందున నాణ్యతతో యుద్ధప్రాతిపదికన పనులు జరిగేలా పకడ్బంధీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. వీటి నిర్మాణాల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తేవాలన్నారు. కలెక్టర్ సంబంధిత అధికారులు ఉన్నారు.

## విద్యార్థుల పురోగతి పరిశీలన



**ప్రజాపక్షం/ఎండపల్లి :** ఎండపల్లి మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి అధ్యక్షతన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం పాఠశాల విద్య, అభివృద్ధిలో కీలకమైన అంశమని, ఎందుకంటే తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పిల్లల విద్యా పరమైన పురోగతి సమీక్షించుకోవడానికి విద్యా వ్యవస్థలోని మార్పులు తెలుసుకోవడానికి, వారి పిల్లల విద్యా పురోగతిని చర్చించడానికి, వారి పిల్లల అభ్యాస సామార్థ్యానికి ఇచ్చే వ్యూహాలను రుపొందించడానికి అవకాశం ఉంటుందని, పిల్లలకు విజయవంతమైన విద్యా అనుభవాన్ని పెంపొందించడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం అవసరం ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల గుల్లకోటలో ప్రయివేట్ పాఠశాలకు దీటుగా భోధన చేయడం క్రమశిక్షణ పెంపొందించడట పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇంకా విద్యార్థుల్లో అభ్యసన స్థాయి పెంచుకోవడానికి తగు సూచనలు చేశారు. పాఠశాల అభివృద్ధిలో మమ్మల్ని భాగస్వామ్యం చేసినందుకు అలాగే ఈ పాఠశాల విద్యార్థుల్లో అన్ని రకాలుగా అభివృద్ధిలో పోటీ పడి ముందుకు నడిపిస్తున్న ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డికి, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చిన సూచలు నమోదు చేసుకోవడం జరిగింది. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమక్షంలో తరగతుల వారీగా విద్యార్థుల చదువులో పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం రమాదేవి, కృష్ణారెడ్డి, నరేష్, మాలతి, ప్రశాంత్, శిరిష, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితోనే విజయం సాధ్యం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సమిష్టి కృషితోనే విజయం సాధ్యం అవుతుందని పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,ఎస్సై శ్రవణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్ జి ఎఫ్ వాలీబాల్ క్రీడా పోటీలు శనివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉత్సాహంగా జరిగాయి. అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను జిల్లా డివైఎస్ఓ సురేష్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, ఎస్సై శ్రావణ్ కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కరు ఆడడం వలన విజయం సాధ్యం కాదని జట్టు మొత్తం కలిసికట్టుగా రాణిస్తేనే విజయం సాధ్యమవుతుందని,వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని, క్రీడలు ఆడడం వలన ఏకాగ్రత పెరుగుతుందని, క్రీడాకారులు రాణించి జాతీయస్థాయిలో ఆడాలని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రముఖులు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, పెద్దపల్లి ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, కరీంనగర్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, జగిత్యాల వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణారెడ్డి, సతీష్, ప్రసాద్, కుమార్, ప్రణయ్, రూప, ఖాజాబీ, సత్యం, సతీష్, సోమశేఖర్, ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు అబ్బయ్య గౌడ్, సాహిరి మహేందర్, కుమార్ కిషోర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది

### మాజీ ఎంఎల్ఎ వొడితెల సతీష్ కుమార్



**ప్రజాపక్షం/చిగురుమామిడి:**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనాలోచిత నిర్ణయాలతో పేద మధ్యతరగతి విధ్యార్థులతో పాటు ప్రజు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్రంలో విద్యావ్యవస్థనుపూర్తిగానీరుకారుస్తోందనిహుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనాలోచిత విధానాలతో పేద మధ్యతరగతి విధ్యార్థులు విద్యకు దూరమవుతున్నారని విమర్శించారు. విద్యార్థులు నష్టపోకుండా చర్యలు చేపట్టడం పోయి వారి జీవితాలతో రేవంత్‌రెడ్డి సర్కారు చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు.కాంగ్రెస్ సర్కారు మెడలు వంచి విధ్యార్థులకు న్యాయం జరిగే వరకు నిరంతర పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.రాష్ట్రరాజధానిలోఅశోక్‌నగర్ ప్రా ంత ంలో గ్రూప్ వన్ పరీక్ష వాయిదా వేయాలని కోరినందుకు అభ్యర్థులపై పోలీసుల దాష్టీకం సరికాదని ఖండించారు. గ్రూప్ వన్ విద్యార్థులను హాస్టళ్లలోకివెళ్లి అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్‌తో పాటు ప్రైవేట్ కళాశాలల మెయింటెనెన్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

## రీజినల్ స్థాయి ఫుట్ బాల్ పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం /రామగిరి :** రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్.జి3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి ఫుట్ బాల్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్వోటు జిఎం బి. సత్య నారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందు కెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి,కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు జూపాక రాంచందర్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వర రావు,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్,స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.వి.నరసింహారెడ్డి, ఇతర నిర్వాహకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన

**ప్రజాపక్షం/బిచ్కుంద:** ముస్లీంల మతగురువైన మహ్మద్ ప్రవక్త కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నర్సింగానందస్వామికి వ్యతిరేకంగా బిచ్కుంద మండలకేంద్రంలో మైనార్టీ నాయకులు శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వామీజీ మాట్లాడే పద్ధతి, తీరు మార్చుకుని దేశంలో ఉన్న వాళ్ళందరూ కలిసి ఉండే విధంగా చూసే స్వామీజీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళి తహసీల్దార్ సురేష్, సర్కిల్ ఇన్సిపెక్టర్ జగడం నరేష్‌లకు మైనార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాషాసేట్, గౌస్, అన్వర్‌సేట్, సందా ని పాల్గొన్నారు.

## 1962 ద్వారా మూగ జీవాలకు వైద్య సేవలు



**ప్రజాపక్షం/ధర్మపురి :** అత్యవసర పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడానికి 108వాహన సిబ్బంది అందిస్తున్న సేవలలాగే ప్రమాదాలలో గాయపడిన అనారోగ్యంతో ఉన్న మూగ జీవాల తక్షణ వైద్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలు గ్రామాల్లో పాడి రైతుల మన్ననలు పొందుతూ విరామమెరుగని సేవలు అందిస్తున్నాయి. ఒక ఉచిత ఫోన్ కాల్‌తో అనారోగ్యంతో బాధపడుతున్న మూగ జీవాల చెంతకు పశు వైద్య సిబ్బంది చేరి వైద్య పరీక్షలు నిర్వహించి, అక్కడికక్కడే చికిత్సను అందిస్తున్నారు. ప్రసవ వేదనతో, అనారోగ్యంతో బాధపడుతున్న, ప్రమాదాల్లో గాయపడిన మూగజీవాలకు తక్షణ వైద్య సేవలు అందిస్తున్నారు. ధర్మపురి 1962 సిబ్బంది, ఇటీవల ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామంలో దుంపేట గంగయ్యకు చెందిన గేదేకు కణతి ఏర్పడి తీవ్రంగా ఇబ్బంది పడగా పశు యజమాని వైద్య సేవల కోసం 1962కి ఫోన్ చేయగా పశు వైద్యులు సాయి తేజ, పారావేట్ మల్లేష్, హెల్పర్ శంకర్, కెప్టెన్ రాకేష్‌లు ఘటన స్థలికి చేరుకుని చిన్నపాటి శస్త్ర చికిత్సతో కణతి తొలగించడంతో రైతులు 1962 చేస్తున్న వైద్య సేవలను ప్రశంసించారు.

**ఒక్క ఫోన్ కాల్‌తో పశు వైద్య సేవలు..: ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎస్‌కే సలీం**

ఒక్క ఫోన్ కాల్‌తో 1962 పశువైద్య సేవలను ఇంటి వద్దకే వైద్య సిబ్బంది వచ్చి మూగ జీవాలకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తారని, పాడి రైతులు 1962 వైద్య సేవలను వినియోగించుకోవాలని అన్నారు.

## డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు సందర్శన

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల, లక్ష్మిదేవి పల్లి గ్రామాల్లో శనివారం ఎంపిడివో చౌడారపు గంగాధర్ పర్యటించి, డంపింగ్ యార్డులు, నర్సరీలు, స్మశాన వాటికలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. వారి వెంట పంచాయితీ కార్యదర్శులు తిరుపతి, సర్వ శ్రేష్ట, ఎఫ్ఏలు ఉన్నారు.

